తమిళనాడు రాష్ట్రం మరియు మరొకరు

వర్సెస్

S. సుబ్రమణియం

జనవరి 24, 1996

[K. రామస్వామి, S. సఘిర్ అహ్మద్ మరియు G.B. పట్టనాయిక్, న్యాయమూర్తులు]

సేవా చట్టము:

తమిళనాడు సివిల్ సర్వీసు (నియంత్రణ మరియు అప్పీలు) నియమాలు:

నియమము 23(i)–డిప్యూటీ తహసీల్దార్–చట్టవిరుద్ధమైన పారితోషికము–ట్రాప్ కేసు–విచారణ–ఆరోపణలు నిరూపించబడ్డాయి–సర్వీసు నుండి తొలగించడం–అప్పీల్ కొట్టివేయబడింది–అప్పీల్లో ట్రిబ్యునల్ సాక్ష్యాలను తిరిగి విశ్లేషించినది మరియు చట్టవిరుద్ధమైన పారితోషికము యొక్క డిమాండు మరియు అంగీకారం సంతృప్తికరంగా నిరూపించబడలేదని పేర్కొంది–సర్వీసు నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తరిసిపుచ్చినది–అప్పీలుపై, సాక్ష్యాల ఆధారంగా అధికారి ఒక చివరి నిర్ధారణకి వచ్చినప్పుడు, ట్రిబ్యునల్కు సాక్ష్యాలను తిరిగి విశ్లేషణ చేయడానికి మరియు ఆరోపణ యొక్క రుజువు మీద తన స్వంత నిర్ణయానికి రావడానికి అధికారం ఉండదు–కావున ఉత్తర్వు త్రోసిపుచ్చబడినది.

B.C.చతుర్వేది వర్సెస్ భారత ప్రభుత్వం, JT (1995) 8 SC 65; తమిళనాడు రాష్ట్రం వర్సెస్ T.V.వేణుగోపాలన్, [1994] 6 SCC 302; భారత ప్రభుత్వం వర్సెస్ ఉపేంద్ర సింగ్, [1994] 3 SCC 357; తమిళనాడు ప్రభుత్వం మరియు మరొకరు వర్సెస్ A.రాజపాన్డియన్, [1995] 1 SCC 216 మరియు భారత ప్రభుత్వం వర్సెస్ B.S.చతుర్వేది, [1995] 6 SCC 749, ఆధారపడినారు.

సివిల్ అప్పీలు అధికారపరిధి: సివిల్ అప్పీల్ నెం.2864/ 1996.

T.A.నెం.1315/1989 యందు మద్రాసు లోని తమిళనాడు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తేదీ 13.11.91 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

A.మరియార్పుతమ్ మరియు శ్రీమతి అరుణ మాథుర్, అప్పీలుదారుల తరపున.

A.V.రంగం మరియు A.రంగనాథన్, ప్రతివాది తరపున.

కోర్టు యొక్క ఈ క్రింది ఉత్తర్వు జారీ చేయబడింది:

అనుమతి మంజూరు చేయబడింది.

తమిళనాడు ఉద్యోగుల నియామకం మరియు సర్వీసు యొక్క షరతులకు సంబంధించి వివాదాలపై అధికార పరిధి కలిగిన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునలును ఏర్పాటు చేసిన తరువాత మద్రాస్ హైకోర్టు నుండి బదిలీ చేయబడిన T.A.నంబర్ 1315/89 (రిట్ పిటిషన్ నెం.2050/84) లో చేసిన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ యొక్క ఉత్తర్వు తేదీ 12.02.1992 నుండి ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు ఏర్పడినది. కేవలం కమిషన్ అభిప్రాయాలను పునరుత్ఘాటించడం మరియు విషయం పరిశీలించబడిందని ధృవీకరించడం తమిళనాడు సివిల్ సర్వీసు (నియంత్రణ మరియు అప్పీలు) నియమాలు (సంక్షిప్తంగా, 'నియమాలు') యొక్క 23(i) వ నియమం యొక్క అవసరాలకు అనుగుణంగా సరైన చట్టబద్ధమైన ఉత్తర్వు కాదని కనుగొన్నందుకు ట్రిబ్యునల్ సెప్టెంబర్ 30, 1983 న ప్రతివాది సేవ నుండి తొలగించే ఉత్తర్వు తేదీ 12.02.1992 ని త్రోసిపుచ్చినది. వివాదంలో లేని వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ప్రతివాది, పళని లోని డిప్యూటీ తహసీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో పాటు పనిచేస్తున్న సమయంలో అవినీతి ఉద్దేశ్యంతో వ్యవహరించారని, పెరుమాళ్ళైచెన్వలాసు గ్రామ పాలై తాలూకా లోని తిరు ఆచార నాయకర్ కుమారుడు తిరు వేలుచామిని డిమాండ్ చేసి మరియు అక్రమంగా పారితోషకం తీసుకున్నారని అభియోగాలు మోపారు.రెవెన్యూ రికార్డుల్లో ఫిర్యాదుదారుడి పేరును మ్యుటేషన్ చేసినందుకు ప్రతివాదికి రూ.50, రెవెన్యూ ఇన్స్పెక్టర్కు రూ.20 చొప్పున వేలుచామి చెల్లించారు. ఫిర్యాదుదారుడు సైన్యంలో పనిచేస్తున్నారు. సెలవుల సమయంలో అతను తన స్వస్థలానికి వచ్చినప్పుడు, అతను మరియు అతని సోదరుడు వారి ఆస్తులను విభజించుకున్నారు. దాని కొనసాగింపుగా, తన వాటాగా వచ్చిన భూముల రెవెన్యూ రికార్డుల్లో తన పేరును మ్యుటేషన్ చేయాలని కోరాడు. ఈ ప్రయోజనం కోసం, అతను మ్యుటేషన్ను ప్రభావితం చేయడానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ను పదేపదే సంప్రదించాడు, అతను పాటించిన కొన్ని చెల్లింపులు చేయాల్సిన అవసరం ఉందని మరియు మొత్తం చెల్లించబడిందని పేర్కొన్నాడు. తహసీల్దార్ కు రూ.50 కావాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారుడు ప్రతివాదిని సంప్రదించినప్పుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏది చెబితే అది చేయాలని ప్రతివాదిని ఆదేశించారు. మరో మాటలో చెప్పాలంటే, ఫిర్యాదు ఏమిటంటే, అధికారిక విధిని

నిర్వర్తించడానికి ప్రతివాది చట్టవిరుద్ధమైన పారితోషికమును కోరినప్పుడు మరియు అతని ఆదేశాల మేరకు అతను తన తరపున అందుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టరుకు చెల్లించాడు. ఆ తరపున అవినీతి నిరోధక శాఖకు కూడా ఫిర్యాదు చేయాగా, రెవెన్యూ ఇన్స్పెక్టరుపై ఉచ్చు(ట్రాప్) వేసి అతన్ని పట్టుకున్నారు. పైన పేర్కొన్న సాక్ష్యము ఆధారంగా, ఆరోపణలు వివరణాత్మక పద్ధతిలో రూపొందించబడ్డాయి, విచారణ నిర్వహించబడింది మరియు విచారణలో తనను తాను రక్షించుకోవడానికి ప్రతివాదికి అవకాశం కూడా ఇవ్వబడింది. సాక్ష్యములను పరిశీలించిన తరువాత, క్రమశిక్షణాధికారి ఆ ఆరోపణ నిరూపించబడిందని నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. షోకాజ్ నోటీసుకు ఇచ్చిన జవాబును పరిగణనలోకి తీసుకున్న తరువాత, ప్రతివాది సర్వీసు నుండి తొలగించబడ్డాడు. అప్పీలు కొట్టివేయబడినది. ట్రిబ్యునల్ను ఏర్పాటు చేసిన తరువాత, నడుస్తూ ఉన్న రిట్ పిటిషన్తో పాటు అన్ని ఇతర సేవా(సర్వీసు) కేసులను ట్రిబ్యునల్కు బదిలీ చేశారు.

ట్రిబ్యునల్ ఫిర్యాదుదారుడి సాక్ష్యాన్ని విశ్లేషించినది, దాని ప్రకారం ఫిర్యాదుదారుడి సాక్ష్యం విరుద్ధంగా ఉందని, ప్రతివాది చట్టవిరుద్ధమైన పరితోషికమును కోరారని మరియు తీసుకున్నారని అప్పీలుదారు సంతృప్తికరంగా నిరూపించలేదని పేర్కొంది. ట్రిబ్యునల్ ఫిర్యాదుదారుడి సాక్ష్యాన్ని విశ్లేషించడంలో తడబడింది, పైన పేర్కొన్న ఆరోపణలను నిరూపించడానికి దానిపై ఆధారపడలేదు. ఆ ప్రాతిపదికన, అది తొలగింపు ఆదేశాన్ని త్రోసిపుచ్చినది. అందువల్ల ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు.

ప్రశ్న ఏమిటంటే: ట్రిబ్యునల్ తన నిర్ధారణలో సాక్ష్యాలను విశ్లేషించడం మరియు ఆరోపణ రుజువు కాలేదని తన స్వంత నిర్ధారణకు చేరుకోవడం సరైనదేనా అని. ట్రిబ్యునల్ అనేది అప్పీలు కోర్టు కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టు యొక్క న్యాయ సమీక్ష(జుడీషియల్ రివ్యూ) అధికారాన్ని ఆర్టికల్ 323A కింద ఉన్న అధికారంతో తీసివేసి, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ చట్టము ద్వారా ట్రిబ్యునలుకు అందజేశారు. ఉద్యోగుల సర్వీసు పరిస్థితులకు సంబంధించిన ఫిర్యాదులపై అప్పీలుదారు యొక్క పరిపాలనా(అడ్మినిస్ట్రేటివ్) చర్యను న్యాయ సమీక్షించే అధికారం మాత్రమే ట్రిబ్యునలుకు ఉందనేది స్థిరపడిన చట్టము. రికార్డులో ఉన్న సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవడం మరియు ఆరోపణ రుజువు చేయబడిందో లేదో కనుగొనడం, క్రమశిక్షణా అధికారి యొక్క ప్రత్యేక పరిధి(డొమైన్). క్రమశిక్షణా చర్యలకు సాక్ష్యం యొక్క సాంకేతిక నియమాలు వర్తించవని మరియు రికార్డులో ఉన్న విషయాలను అధికారులు పరిగణించాలనేది సమానంగా

స్థిరపడిన చట్టం. న్యాయ సమీక్ష యందు, సాక్ష్యమును విశ్లేషించడానికి మరియు దాని స్వంత నిర్ణయానికి రావడానికి న్యాయస్థానానికి లేదా ట్రిబ్యునలుకు అధికార పరిధిని తగ్గించే అధికారం లేదని స్థిరపడిన చట్టము. న్యాయ సమీక్ష (జ్యుడీషియల్ రివ్యూ) అనేది ఒక నిర్ణయం నుండి అప్పీలు కాదు, కానీ నిర్ణయం తీసుకున్న విధానం యొక్క సమీక్ష. ఇది నేరస్థుడు న్యాయమైన వ్యవహారణను పొందేలా చూడటానికి ఉద్దేశించబడింది మరియు కోర్టు లేదా ట్రిబ్యునల్ దృష్టిలో అధికారిచే తీసుకోబడిన నిర్ణయం తప్పనిసరిగా సరైనదని నిర్ధారించడానికి కాదు. సాక్ష్యాల ఆధారంగా అధికారి ఒక చివరి నిర్ధారణకి వచ్చినప్పుడు, ట్రిబ్యునల్కు సాక్ష్యాలను తిరిగి విశ్లేషణ చేయడానికి మరియు ఆరోపణ యొక్క రుజువు మీద తన స్వంత నిర్ణయానికి రావడానికి అధికారం ఉండదు. కోర్టు/ట్రిబ్యునల్ తన న్యాయ సమీక్షలో పరిగణించవలసిన ఏకైక విషయం ఏమిటంటే, నిర్ధారణ(కన్క్లూషన్) అనునది రికార్డులో ఉన్న సాక్ష్యము ఆధారంగా ఉందా మరియు నిశ్చయించి ప్రకటించిన(ఫైండింగ్స్) వాటికి మద్దతు ఇస్తుందా లేదా నిర్ధారణ అనునది ఎటువంటి సాక్ష్యము ఆధారంగా లేకుండా ఉందా అని పరిగణించడం. ఇది ఈ న్యాయస్థానం యొక్క స్థిరమైన దృక్పథం, B.C. చతుర్వేది వర్సెస్ భారత ప్రభుత్వం, JT (1995) 8 SC 65; తమిళనాడు రాష్ట్రం వర్సెస్ T.V. వేణుగోపాలన్, [1994] 6 SCC 302; భారత ప్రభుత్వం వర్సెస్ ఉపేంద్ర సింగ్, [1994] 3 SCC 357; తమిళనాడు ప్రభుత్వం మరియు మరొకరు వర్సెస్ A. రాజపండియన్, [1995] 1 SCC 216 మరియు భారత ప్రభుత్వం వర్సెస్ B.S. చతుర్వేది, [1995] 6 SCC 749. స్థిరపడిన చట్టపరమైన స్థితిని దృష్టిలో ఉంచుకుని, సాక్ష్యమును విశ్లేషించడంలో మరియు ఆరోపణ నిరూపించబడలేదని దాని స్వంత నిర్ధారణకు రావడంలో, ట్రిబ్యునల్ చట్టము యొక్క తీవ్రమైన పొరపాటు చేసింది. అందువల్ల ట్రిబ్యునల్ యొక్క దృక్పథం చట్టవిరుద్ధమని మేము భావిస్తున్నాము. తదనుగుణంగా ఉత్తర్వు త్రోసిపుచ్చబడినది. OA/TP/WP కొట్టివేయబడినవి.

తదనుగుణంగా అప్పీల్ అనుమతించబడినది. I.A. కొట్టివేయబడినది. ఖర్చులు లేవు.

అప్పీలు అనుమతించబడింది.

అనువదించినవారు ARK.

అనువదించిన పేజీల సంఖ్య – 4.